విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

మురళి నగర్ లో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - గోకవరం: మండల కేంద్రమైన గోకవరం గ్రామం మురళి నగర్ నందు మురుగునీరు వెళ్లడానికి సరైన మార్గం లేకపోవడంతో స్థానికులు కోరిక మేరకు మండల పరిషత్ నిధుల నుండి సుమారు 6 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడానికి ఆదివారం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కొబ్బరి కాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ గ్రామంలో లోనే కాకుండా మండలంలోని ఏ పంచాయతీలో నైనా అపరిశుభ్ర వాతావరణం లేకుండా చక్కని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని అత్యధికంగా డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీరు వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో ఉండాలి అనేద వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లక్ష్యమని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి చినబాబు, వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాదు, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, చిటికెలపాండు, శ్రీను, వైసీపీ సీనియర్ నాయకులు సుంకర .వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు అయితా బత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ఆంద్రు అనిల్ సీనియర్ నేతలు గన్నమణి హరికృష్ణ ఉప్పులూరి రాంబాబు సుదుటమాటిశ్రీనివాస కోటారు డ్రోకాంత్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మ పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర - కాకినాడ : సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. కాకినాడ రూరల్,తూరంగి పంచాయతీ, పగడాలపేటలో వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ పట్ల వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు, హరీష్ తలాటం, పినిశెట్టి సురేష్, యర్రంశెట్టి చలపతి, కాకర్ల అబ్బాయ్, వాసిరెడ్డి శేషు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'రా కదలి రా' విజయవంతం చేయాలి....

విశాలాంధ్ర-పెరవలి: సోమవారం రాజమండ్రిలో జరిగే రా కదలి రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలో గల టి డి పి నాయకులు బొడ్డు రామాంజనేయులు అతికాల శ్రీను సలాది కృష్ణ మూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గం టి డి పి ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో రా కదలి రా కార్యక్రమానికి పెద్ద ఎత్తున మండలం నుండి టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

చాగల్లు నూతన ఎస్సైగా పేరూరి

విశాలాంధ్ర - చాగల్లు : నిడదవోలు పట్టణ పోలీస్ స్టేషన్ నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ఆదివారం చాగల్లు పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు,ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నాగరాజును స్టేషన్ సిబ్బందితో పాటు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు గ్రామస్తులు అభినందించారు.

నగర పంచాయతీ కమిషనర్ బదిలీ

విశాలాంధ్ర - ముమ్మిడివరం : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ కమిషనర్లు బదిలీ ప్రక్రియ చేపట్టింది. ఈ నేపథ్యంలో ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ జి లోవరాజును కృష్ణాజిల్లా తిరువూరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. గుడివాడ మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న టీవీ రంగారావును ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చలో అభియాన్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : భారతీయ జనతా పార్టీ చేపట్టబోయే ఛలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం పట్టణ మరియు రూరల్ మండలాల శక్తి కేంద్ర ఇంచార్జుల సమావేశం స్థానిక భాజపా నాయకుడు రెడ్డి లోవరాజు గృహం వద్ద అసెంబ్లీ కన్వీనర్ ఘంటా బాలుదొర ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, బీజేపీ రాష్ట్ర విస్తారక్ ఉన్ని కృష్ణ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ కమిటీలు, శక్తి కేంద్ర ఇంచార్జుల బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు శింగిలిదేవి సత్తిరాజు, మూడు మండలాల అధ్యక్షులు గట్టిం వెంకటరమణ, కూరాకుల రాజా, కంద వీరాస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరంలో 'జనం కోసం పవన్-పవన్ కోసం మనం'

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం పోలవరం గ్రామంలో జనం కోసం పవన్-పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఉమ్మడి కార్యాచర ణలో భాగంగా జనసేన నాయకులు పోలవరం గ్రామ అధ్యక్షులు దెయ్యాల హరిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉన్న జనసేన పార్టీ పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీగారు, ఈ గ్రామంలో పంతం నానాజీ గారికి స్థానిక ప్రజలు వారి సమస్యలను విన్నవించారు. స్థానిక జనసేన పోలవరం యువత మరియు టీడీపీ నాయకులు రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

పిఠాపురం జగ్గచెరువులో కబ్జాలు అడ్డుకున్న సీపీఐ, ఏఐటీయుసీ

విశాలాంధ్ర - పిఠాపురం : స్థానిక జగ్గయ్య చెరువులో 257 సర్వే నెంబర్ భూమిని అధికార పార్టీ నాయకులు కబ్జాకు పాల్పడుతు న్నా రు. రాత్రికి రాత్రే జెసిబిలతో తుప్పలు తొలగించి 84 సెంట్లు స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తుండగా సిపిఐ పిలుపుమేరకు అధికారులు స్థలం దగ్గర చేరుకుని జెసిబిని అడ్డుకున్నారు. ఆదివారం ఉదయం కబ్జా జరిగిన స్థలానికి సిపిఐ నాయకులు ఏఐటీయుసీ నాయకులు మున్సిపల్ కార్మికులతో వెళ్లి కార్మికులకి ఆ స్థలంలో కాలని ఏర్పాటు చేయాలని ఎర్రజెండాలు పాతారు. ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న దౌర్జన్యం చేసి కబ్జాలకు అధికార పార్టీ పాల్పడుతున్నారని, అధికారులు అండగా ఉంటున్నారన్నారు. అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. జగ్గయ్య చెరువులో ఒక్కొక్క పేరున 20 పట్టాలు మంజరై ఉన్నాయని, ఎప్పుడో పిఠాపురం నుండి పోయిన రెవెన్యూ అధికారులపేరుతో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ఆ పట్టాల పంపిణీలను రద్దు చేసి కబ్జా గురవుతున్న స్థలాన్ని పరిరక్షించి, కార్మికులకు ఇండ్లస్థలంగా ప్రకటించాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో సంబంధిత కార్యాలయం దగ్గర పోరాటం చేస్తామని హెచ్చరించారు. ముత్యాల అప్పారావు, పొట్లూరి అమ్ములు, బంగారు కన్నయ్య, చెక్క అప్పలకొండ, ఎర్రంశెట్టి పద్మ, గూడుపు సత్యవతి పాల్గొన్నారు.

కొవ్వూరు టీడీపీ టిక్కెట్ దక్కేది ఎవరికీ?

- ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు మధ్య రసవత్తర టికెట్ దోబూచులాట
- స్థానికేతర్లకు ఇవ్వొద్దంటూ స్థానిక ఆశావాదుల జేఏసీ
- గురిపెట్టిన జనసేన
- మేము సైతం సై అంటున్న ఆమ్ ఆద్మీ

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : గోదావరి జిల్లాలో కొవ్వూరు నియోజకవర్గం తెదేపాకు కంచుకోటగా ఉండేది . పార్టీ ఆవిర్భావ 1983 నుంచి రెండుసార్లు మినహా తెదేపా గెలుస్తూ ఉండేది. అయితే ఓటమి ఎప్పుడు జరిగినా అది తెదేపాలో ఉన్న వర్గ విభేదాలు వల్లే జరుగుతుంది తప్ప ప్రత్యర్థ పార్టీ ప్రాబల్యం కాదు. ఇక్కడ తెదేపాకు బలమైన సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు. అలాగే ద్వితీయ శ్రేణి నాయకులు కూడా ఎక్కువగానే ఉన్నారు. అయితే నాయకులు మధ్య ఉన్న సమన్వయ లోపం పార్టీ ఓటమికి కారణమవుతున్నాయని ఇక్కడ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . 1983 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పెండ్యాల వెంకట కృష్ణారావు గెలుస్తూనే ఉన్నారు అయితే పార్టీలో ఉన్న విభేదాలు ఆయనకు కూడా ఒకసారి ఓటమికి గురిచేసాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి . ఇక్కడ పార్టీ క్యాడర్ ఎంత పటిష్టంగా ఉన్నా నాయకులు మధ్య ఉన్న కొన్ని స్వార్థపూరిత రాజకీయాలు మా పార్టీని ఓటమి పాలు చేస్తున్నాయని కార్యకర్తలు బాహాటంగానే చెప్తున్నారు. 2024 లో అటువంటి పరిస్థితి ఉండకూడదని విజయం వైపు పార్టీని నడిపించాలని అన్ని వర్గాలను సమన్వయపరిచి ఒక తాటిపైకి తేవాలని అధిష్టానం భావించి ఒక ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేసినా, ఆ కమిటీ విఫలమైందని, ఎప్పటిలాగే మునుపటి కన్నా ఐక్యత పెరగకపోగా, దానికి మించి వర్గ విభేదాలు మరింత పెరిగాయని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము పార్టీని అధికారంలో తేవాలని దాన్లో భాగంగా కొవ్వూరు విజయాన్ని చంద్రబాబుకు అందించాలని భావిస్తుంటే ఇక్కడ మాత్రం ఐక్యతలోపించి టికెట్ల కోసం విభేదాలు మరింత పెరిగాయని , స్థానికేతర్లు ఒకవైపు, స్థానికులు ఒకవైపు ప్రయత్నాలు చేసుకుంటున్నారని , అందర్నీ ఐక్యంగా చేసి ఒక అభ్యర్థిని సూచించడంలో ఇక్కడి నాయకత్వం విఫలమైందని కార్యకర్తలు చెబుతున్నారు . అధికారం లో ఉన్నప్పుడు ఏర్పడిన వర్గ విభేదాలు అధికారం కోల్పోయిన తర్వాత కూడా కొనసాగుతూ అడపాదడపా బహిర్గతం అవుతూనే ఉన్నాయి. నాటినుండి ఇక్కడ ఏర్పడిన విభేదాలు దృష్ట్యా ఆశావాహుల సంఖ్య పెరిగింది. ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటూ ద్వితీయ శ్రేణి నాయకులను ఎప్పటికప్పుడు ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేసుకుంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ టిక్కెట్ నాకంటూ... నాకేనంటూ ఉనికిని చాటుకొనే ప్రయత్నం చేస్తున్నారు. అప్పటినుండి పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు కన్నా ఆశావాహులే ఎక్కువగా పాల్గొంటున్నారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను ప్రజల దృష్టిలోకి తీసుకెళ్లటం , ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ధర్నాలు, ర్యాలీలు వంటి కార్యక్రమాల్లో సైతం ఆశావాహులే ఎక్కువగా పాల్గొంటున్నారు. అయితే ఈ ఆశావాహులందరూ స్థానికులే కావటం గమనార్హం . అయితే మాకు టిక్కెట్ రాదేమో అని గ్రహించిన ఈ ఆశావాదులు అందరూ స్థానికత్వం అంశాన్ని లేవదీశారు. ప్రధానంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య తారాస్థాయికి టికెట్టు వ్యవహారం ఒక కొలిక్కి వచ్చింది అని గ్రహించి వారు ఇద్దరూ స్థానికేతర్లు అని 2009 నుంచి ఇక్కడ స్థానికేతురులకే అవకాశం కల్పిస్తున్నారని దాని ప్రభావం వల్లే పార్టీలో విభేదాలు పెరుగుతున్నాయని ఈసారైనా స్థానికులకు అవకాశం కల్పించాలని ఆశావాదులు ఒక జేఏసీగా ఏర్పడి అమరావతికి చేరుకొని వారి గోడు వెల్లవించుకున్నారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. గతంలో పనిచేసిన మాజీ మంత్రి జవహర్ పనితీరు పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తెలుగు తమ్ముళ్లు తెదేపా అధికారంలో ఉన్నప్పుడే రోడ్లెక్కి ర్యాలీ నిర్వహించారు. అప్పుడే మంత్రికి వ్యతిరేక వర్గముగా కొందరు , అనుకూల వర్గంగా మరికొందరు గా నియోజవర్గం తెదేపా పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. 2019లో ఇక్కడ అభ్యర్థిని మార్చినా వర్గ విభేదాలు సమసిపోకపోవడం వల్ల తెదేపా మరోసారి ఓటమి చవిచూసింది . ఇటువంటి పరిస్థితిని ఆలస్యంగా గమనించిన తెదేపా అధిష్టానం ఇక్కడ సమన్వయ కమిటీ ఏర్పరిచి రెండు వర్గాలను ఒక తాటిపై తీసుకొచ్చి 2024లో పార్టీని గెలిపించే విధంగా క్యాడర్ను పటిష్టం చేయాలని భావించి ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. అయితే ఈ కమిటీ ఐక్యతను సాధించడంలో విఫలమైందని ఈ కమిటీ వల్లే పార్టీ ప్రతిష్ట మరింత దిగజారిపోయిందని వర్గ విభేదాలు మరింత పెరిగిపోయాయని కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్నారు. టికెట్ కోసం ఆశించే ఆశావాదులు ప్రయత్నాలు చేస్తున్నా పార్టీ టికెట్ వ్యవహారంలో ఒక అభ్యర్థిని సూచించడంలో కూడా ఈ కమిటీ విఫలమైందని పార్టీ శ్రేణులు చెప్తున్నారు . ఓ పక్క మాజీమంత్రి తన వర్గాన్ని కాపాడుకుంటూ రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలు అధినాయకత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ తానే ముందుగా ఉంటూ అధిష్టానం దృష్టిలో ఆకర్షితులయ్యారు ఇటువంటి పరిస్థితుల్లో కార్యకర్తలు ఎటువైపు ఉండాలో అర్థం కాని దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. అదేవిధంగా జంపింగ్లు అటూ.. ఇటూ కొనసాగుతూనే ఉన్నాయి. కొందరు మాత్రం రెండువైపులా ఉంటూ ద్వితీయ శ్రేణి నాయకత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ జరుగుతున్న పరిణామాల పట్ల వేచి చూస్తున్నారు . గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఇక్కడ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు . ఒక దశలో ముప్పిడి కే పార్టీ టికెట్ ఖరారు అయిందని ఒక వర్గం వారు విస్తృతంగా ప్రచారం చేస్తుండగా లేదు మాకే వచ్చేస్తుంది అంటూ మాజీ మంత్రివర్గం చెబుతున్నారు . ఈ పరిణామంలో ఇప్పుడు దాకా టికెట్ కోసం ప్రయత్నాలు చేసిన ఆశావాదులు ఒక్కసారిగా స్పందించి ఒక జేఏసీగా ఏర్పడి మాలో ఎవరికి ఇచ్చి టిక్కెట్ ఇచ్చిన పర్వాలేదు కానీ స్థానికులకు మాత్రమే ఇవ్వాలని ఒక స్థానిక వాదాన్ని లేవదీసి అమరావతి చేరుకుని వినతి పత్రం సమర్పించారు. మరోపక్క జనసేన పొత్తు ఖరారు అయితే ఈ టికెట్ మాదేనట్టు జనసైనికులు బాహాటంగా చెబుతున్నారు . జనసేనకు టికెట్ కేటాయించవలసిన పరిస్థితి వస్తే మరో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు కు జనసేన తరఫున టికెట్ దక్కే అవకాశం ఉంది. ఇదే జరిగితే టీడీపీ ఎంతవరకు సపోర్ట్ చేస్తోంది అనేది ప్రశ్నర్ధకమే..? ఎందుకంటే గతంలో తెదేపా ఎంఎల్ఏ గా పనిచేసిన టివి రామారావు కూడా తెలుగుదేశం లో అసంతృప్తి ని ఎదుర్కొని 2014 లో టిక్కెట్ కోల్పోయారు. అప్పుడు అనూహ్యంగా తెరపైకి వచ్చిన కేయస్ జవహర్ కు టిక్కెట్ దక్కడం తో ఎమ్మెల్యే గా గెలిచి మంత్రిగా కూడా పనిచేసారు. తర్వాత జవహర్ పై కూడా తెలుగు తమ్ముళ్లు రోడ్డెక్కి ర్యాలీలు చేసి అసంతృప్తి ని వ్యక్తం చేశారు. షరా మామూలే అన్నట్లుగా 2019 లో జవహర్ కూడా పార్టీ లో ఏర్పడిన అసంతృప్తి వల్ల టిక్కెట్ కోల్పోయారు. అధిష్టానం మాత్రం జవహర్ కు తిరువూరు టిక్కెట్ ఇచ్చినా అక్కడ ఓటమి చవిచూడక తప్పలేదు. ఇక ముప్పిడి వెంకటేశ్వరరావు విషయానికి వస్తే 2014 లో గోపాలపురం ఎమ్మెల్యే గా తలారి వెంకట్రావు పై గెలుపొందారు. 2019 వైసీపీ గాలిలో తలారి వెంకట్రావు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత గోపాలపురం లో మద్దిపాటి వెంకట్రాజు ను ఇంఛార్జి గా పార్టీ నియమించ డం తో ముప్పిడి అభ్యర్థిత్వం ప్రశ్నర్ధకంగా మారింది. వైసిపి గోపాలపురం లో గెలుపొందిన తలారి వెంకట్రావుకు కొవ్వూరు టికెట్ ఖరారు చేసింది ఇప్పుడు వెంకటేశ్వ రరావుకు కొవ్వూరు టిక్కెట్ ఇస్తే తిరిగి తలారి ముప్పిడి మధ్య మూడోసారి రసవత్తర పోరు నెలకొనే అవకాశం ఉంది. ముప్పిడి స్థానం మారి కొవ్వూరు కు దాదాపుగా ఖరారు అయ్యినట్లేనని జనసేన టిక్కెట్ల వ్యవహారం తేలిపోతే ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానికేతర్లు కు టిక్కెట్ ఇవ్వటం వల్ల ఇక్కడ పరిస్థితిని బట్టి నడుచుకోవడంలో వారు విఫలం కావడం వల్ల వర్గ విభేదాలు ఏర్పడుతున్నాయని అందువల్ల ఈసారి స్థానికు లకు టిక్కెట్ ఇవ్వాలని స్థానిక అభ్యర్థులు అధిష్టానానికి విన్నవించుకున్నారు. స్థానికుల్లో ముప్పిడి రాజు, వేమగిరి వెంకట్రావు, కొప్పాక జవహర్, పెనుమాక జయరాజ్ , కొల్లి రమేష్ , రాపాక శ్రీనివాస్, రాపాక సుబ్బారావు, కాంతరాజు, జిజి చలం, అయినపర్తి రాజేంద్రప్రసాద్ పాలూరి నీలిమ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. తెదేపా జనసేన అభ్యర్థులు ఒకవైపు పోటీ పడుతుంటే మరోవైపు మేము సైతం పోటీలో ఉంటూ ఆమ్ ఆద్మీ పార్టీ కూడా కొవ్వూరులో భారీ ర్యాలీ నిర్వహించింది ఆ పార్టీ నుండి ఎంగల వరప్రసాద్ పోటీకి సన్నద్ధమవుతున్నారు. చివరకు కొవ్వూరు టికెట్ ఎవరికి వరిస్తుంది తెదే పాకా.?.. జనసేన కా..?. తెదేపాకు వస్తే ఎవరికి ఇస్తా రు..? అధిష్టానం మాజీలువైపా ..? లేక స్థానికులు వైపా .. ? అనేది వేచి చూడాల్సిందే..?

మన అక్కా చెల్లెళ్ళు లక్షాధికారులు: మంత్రి వేణుగోపాలకృష్ణ

- రాష్ట్రవ్యాప్తంగా 4వ విడతలో 7,98,345 గ్రూపులకు రు. 25 వేల570 కోట్ల రూపాయలు
- రాజమండ్రి రూరల్ నియోజకవర్గం లో నాలుగు విడతల్లో 2635 గ్రూపులకు రు.99.77 కోట్ల రుణమాఫీ
- ఒక్క 4వ విడతలోనే రు.2,635 గ్రూపులకు రు.22.77 కోట్ల జమ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: ప్రజా సంకల్ప పాదయాత్రలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘ మహిళలను రుణ విముక్తులను చేస్తూ వై.యస్.ఆర్. ఆసరా పథకాన్ని 4 విడతల్లో అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపామని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమాటోగ్రఫి శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం రాజమండ్రి రూరల్ మండలం లో నాలుగో విడత ఆసరా కార్యక్రమానికి హుకుంపేట "డి మార్ట్ " ప్రక్కన గల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వేణుగోపాల కృష్ణ, రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, అధికారులు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ ఆసరా పథకం కింద నాలుగు విడతలుగా 7,98,395 గ్రూపులోని 79 లక్షల మంది సభ్యులకు రూ. 25 వేల 570 కోట్ల ఆసరా గా స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు డ్వాక్రా రుణాలను పూర్తిగా చెల్లించి ఆర్థిక భరోసాను కల్పించామన్నారు. ఒక్క రాజమండ్రి రూరల్ మండలం లోనే గత నాలుగు విడతలుగా ఆసరా పథకం క్రింద 2635 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రు. 99.15 కోట్ల ను వైయస్సార్ ఆసరా ద్వారా అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్క నాలుగో విడతలోనే రూరల్ మండలంలో రు.22.77 కోట్ల రుణమాఫీ చేశామన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో స్వయం సహాయ సంఘాల గ్రూపు సభ్యులకు పావలా వడ్డీ అందిస్తే, నేడు ముఖ్యమంత్రి జగనన్న ఆసరా పథకం ద్వారా పూర్తి రుణమాఫీ చేశారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీన్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చంద్ర నాగేశ్వర్, డి ఆర్ డి ఎ పి డి ఎన్ వి ఎస్ మూర్తి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కే ఎస్ జ్యోతి, ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు, మండల జెసిఎస్ సెక్రటరీ తాడికొండ విష్ణుమూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, స్థానిక నాయకులు ముత్యాల పోసుకుమార్, సాధనాల శివ , బొప్పన సుబ్బారావు సచివాలయకన్వీనర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆర్పీలు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వింత వేషాలతో ఆకట్టుకున్న గెద్దపేట సంబరం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామ దేవత శ్రీ రావులమ్మ తల్లి సంబరం ఆదివారం వైభవం గా జరిగింది. సంక్రాంతి అనంతరం ప్రతి ఏడాది గ్రామంలోని వీధుల వారిగా సంబరాలను నిర్వహిస్తారు. ఆది, మంగళ, గురు వారాల్లో ఈ సంబరాలను నిర్వహిస్తారు.గెద్దపెటకు చెందిన సంబరాన్ని వివిధ వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు. బందిపోటు, పులి వేషధారణలు ఈ సంబరంలో ఆకట్టుకున్నాయి. వీధుల్లో సంబరాన్ని నిర్వహించడంతో గ్రామస్థులు తిలకించారు.

రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలలో గుమ్మిలేరు

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలలో ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామానికి చెందిన రైతు కోరా వీరభద్రరావు మరోసారి సత్తా చాటుకున్నారు. కాకినాడ జిల్లా పత్తిపాడు మండలం ధర్మవరంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలలో వీరభద్రరావుకు చెందిన ఎడ్ల జత ప్రథమ స్థానం సాధించాయి. గత నెలలో తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన విషయం విదితమే. ధర్మవరంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు చేతుల మీదుగా బహుమతిని స్వీకరించారు. ఈ మేరకు వీరభద్రరావును పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కర్రసాము పోటీలలో మండల కేంద్రమైన ఆలమూరు మదర్ థెరీసా స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు పలు విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఆ సంస్థ గ్రాండ్ మాస్టర్ టీ అబ్బులు తెలిపారు. అండర్ 14 (ఏ) విభాగంలో బుంగ అశ్విన్,(బి)విభాగంలో రాజాని నాగ వెంకట అఖిల్, వెపన్ విభాగంలో గెద్దడ జ్యావి కిరణ్, అలాగే బాలికలు అండర్ 9 విభాగంలో కట్టా అనుశ్రీ కార్తీక్‌లు గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. మండలంలో పలువు నాయకులు, మాస్టర్స్ వెంకటలక్ష్మి, సందీప్ కిరణ్, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

గండేపల్లి లక్ష్మీ గణపతి ఆలయానికి సాయం

విశాలాంధ్ర - గండేపల్లి : జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గండేపల్లి కొత్తపేటలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని తన అభిమాన నాయకుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ఆలయ కమిటీ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ, గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు వెలమాటి కాశి, జిల్లా టిడిపి బీసీ సెల్ నాయకులు చిటికెల కన్నబాబు, వెంపాటి సతీష్, ఆలయ కమిటీ పెద్దలు చలుమూరి అప్పారావు, నాలం శ్రీను, వేఖ నాగరాజు, వేఖా పరదేశి నాయుడు, తెడ్లపు శివయ్య, సలుమూరి బాలు, నాలం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం నుంచే పోటీ చేస్తా :తానేటి

విశాలాంధ్ర-దేవరపల్లి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకే గోపాలపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఈ విషయంలో ఇటువంటి అపోహలు వద్దు రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనిత వెల్లడించారు దేవరపల్లిలో ఆదివారం సాయంత్రం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో దేవరపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలతో ఆత్మీయత సమావేశం జరిగింది. ఈ సమావేశం దేవరపల్లి మండలం వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ అధ్యక్షులు జరిగింది ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కొన్ని రాజకీయ కారణాలవల్ల కొన్ని నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్చుతున్నారు అన్నారు. ఈ విధంగా నేను గోపాలపురం నియోజకవర్గం నుండి తలారి వెంకటరావు కొవ్వూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని మరింత వెల్లడించారు 2019 ఎన్నికల్లో ఇచ్చిన మెజారిటీ తోనే తిరిగి గోపాలపురం నియోజకవర్గం నుండి గెలిపించాలని కోరారు నియోజకవర్గంలో తనను గెలిపించి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలని ఆమె కోరారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు గన్నమణి వెంకటేశ్వరరావు జనార్ధన రావు ఎంపీపీ కేవీకే దుర్గారావు వైసీపీ నేతలు మేడిపోయిన గంగరాజు గడ జగదీష్ గడ రాంబాబు కుసునూరి సతీష్ ఆచంట అనసూయ తదితరులు తానేటి వనితను గోపాలపురం నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా మంత్రి తానేటి వనితను పార్టీ నేతలు కార్యకర్తలు గజమాలతో సత్కరించారు దేవరపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నేతలు పాల్గొన్నారు

కొవ్వూరు సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొవ్వూరు: కొవ్వూరు తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంతమణి రామకృష్ణ అధ్యక్షున కొవ్వూరులో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఈనెల 29వ తేదీన అనగా సోమవారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కతేరు తిరుమల స్కూల్ పక్కన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్నటువంటి రా... కదలిరా... భారీ బహిరంగ సభకు కొవ్వూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సభను విజయవంతం చేయాలని తెలియజేశారు. కొవ్వూరు క్రౌడ్ మొబలైజేషన్ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు గొల్లపల్లి సుబ్బారావు కొవ్వూరు నియోజకవర్గం అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్ కొవ్వూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు వేమగిరి వెంకట్రావు పెనుమాక జయరాజు కాంత రాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

టీడీపీ సభ విజయవంతం చేయాలి:నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని కాతేరులో నేడు (సోమవారం) జరగబోయే చంద్ర బాబు నాయుడి రా.. కదలిరా బహిరంగ సభకు నియోజకవర్గం నుండి తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.ఆదివారం స్థానిక తమలంపూడి సుధాకర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి సుమారు 20 వేలమంది సభకు తరలి వెళ్లే విధంగా కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి కూడా పెద్ద ఎత్తున వైసీపీ నుంచి టిడిపి, జనసేనలోకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారని ఇప్పటికే పలు గ్రామాల్లో వైసిపి నుండి టిడిపికి రావడం జరిగిందని నల్లమిల్లి చెప్పారు. నేడు ఉన్న పరిస్థితి, ప్రజా స్పందన చూస్తే నియోజకవర్గంలో కనీసం 15 వేల మెజార్టీతో తెలుగుదేశం జనసేన కూటమి విజయం సాధిస్తుందనడంలో సందేహం లేదని రామకృష్ణారెడ్డి అన్నారు.అదే విధంగా రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమి 160 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని నల్లమిల్లి పేర్కొన్నారు. రా కదలిరా బహిరంగ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జనసేన నేతలు రావాడ నాగు తదితరులు ఉన్నారు.

రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్‌కి వీర విధేయుడు

విశాలాంధ్ర - మండపేట : పులి కడుపున పులే పుడుతుందన్నట్లు రాజశేఖర్ రెడ్డి కడుపున పుట్టిన షర్మిలమ్మ ఎవ్వరినీ లెక్క చేయకుండా ధైర్యంగా ముందుకు వెళుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చారని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కామన పాల్గొని మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అంటే ప్రాణమన్నారు. ఆయన తుది శ్వాస వరకూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం రాజన్నకు పెద్ద పీట వేసిందన్నారు. రెండుసార్లు ప్రదేశ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ గానూ, రెండు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి గానూ అవకాశం కల్పించిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఫోటో పెట్టుకునే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే వుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక కొడుకుగా తండ్రి ఫోటో వాడుకోవచ్చేమో గానీ పార్టీ పరంగా మాత్రం ఆయన ఫోటో వాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. రాజన్న నిజమైన వారసురాలు షర్మిల మాత్రమేనన్నారు. షర్మిలమ్మ వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రిగా షర్మిలాలు ప్రమాణ స్వీకారం చేసీ తీరుతారన్నారు. రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులంతా కష్టించి పని చేయాలని కామన పిలుపునిచ్చారు. షర్మిలకు చిన్ని అపకారం తలపెట్టినా కాంగ్రెస్ పార్టీ అంతా కలిసి బుద్ధి చెబుతుందనీ హెచ్చరించారు.

పాలనలో పారదర్శకతకే వలంటీర్ వ్యవస్థ

- మాజీ మంత్రి తోట నరసింహం

విశాలాంధ్ర - గోకవరం: పాలనలో పారదర్శకత ఉండా లనే ఆలోచనతో రూపుదిద్దుకున్నదే వాలంటీర్ వ్యవస్థ అని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. ఆదివారం గోకవరంలో ఓ ప్రయివేట్ హాల్ లో వాలంటీర్లు, డ్వాక్రా యానిమేటర్ లతో నిర్వహించిన సమావేశానికి తోట నరసింహం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వ పథకాలను నేరుగా, పారదర్శకంగా లబ్ధిదారులకు చేర్చుటలో వాలంటీర్లు సేవలు అభినందించదగ్గవన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.